andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.5 కనిష్ఠం 24.7
ఆంధ్రజ్యోతి
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
శుక్రవారం 16 మే 2025

రేపు కామారెడ్డిలో జాబ్‌మేళా

కామారెడ్డి టౌన్, మే 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన శాఖాధికారి కార్యాలయంలో శనివారం జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పనశాఖాధికారి మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరుణ్‌మోటర్స్‌లో రిలేషన్ మేనేజర్ పోస్టుల కోసం ఏదైన డిగ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ ఇన్ బీటెక్/డిప్లొమా చేసి ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోబడి వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఈ జాబ్ ఇంటర్వ్యూకు హాజరయ్యే వాళ్లు బయోడేటాతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

గ్రామానికో జీపీవో..
లైసెన్స్‌ సర్వేయర్లు

- త్వరలోనే నియమించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- లైసెన్స్ సర్వేయర్ల కోసం కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 2 నుంచి భూ భారతి కొత్త చట్టం అమలు
- భూ వివాదాలు పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి
- ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ లింగంపేటలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన


లింగంపేటలో భూ భారతి దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

కామారెడ్డి, మే 15(ఆంధ్రజ్యోతి) : ప్రతీ రెవెన్యూ గ్రామానికి గ్రామ పాలనాధికారి (జీపీవో)తో పాటు లైసెన్స్ సర్వేయర్‌ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. వీరి నియమాకం కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. జీపీవోల కోసం గతంలో పని చేసిన వీఆర్‌వోలు, అర్హత కలిగిన వీఆర్ఏలను దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. వారికి అవకాశం కల్పించనున్నారు. రానున్న రోజుల్లో భూ సమస్యలు లేకుండా చూడాలనేదే ప్రభుత్వ లక్ష్యం ఇందులో భాగంగా భూ భారతి కొత్త చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. మొదటి విడత కింద పైలెట్ ప్రాజెక్ట్ మండలాల్లో కొత్త చట్టాన్ని అమలు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో భాగంగా లింగంపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయగా వేల సంఖ్యలోనే దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ఆ దరఖాస్తుల సమస్యలు పరిష్కారం కోసం వేగంగా పరిశీలన కొనసాగుతోంది.

జూన్ 2 నుంచి కొత్త చట్టం అమలులోకి

భూ సమస్యలు లేకుండా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. జూన్ 2 నుంచి ఈ చట్టం అమలులోకి రానున్నండడంతో అదేరోజు నుంచి ప్రతీ రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తహసీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ బృందాలు ప్రతీ గ్రామంలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కారిస్తారు. భూ భారతిలో దాదాపు 80 శాతం సమస్యలు తహసీల్దార్ స్థాయిలో, మరో 10 శాతం ఆర్‌డీవో, ఇంకో 10 శాతం కలెక్టర్ స్థాయిలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భూ సమస్యలు ఉన్నవారంతా గ్రామాల్లో జరిగే సదస్సులో సమస్యలు తెలియజేసి పరిష్కారించుకోవాలని కోరుతున్నారు.

473 జీపీవోలు నియామకమయ్యే అవకాశం

గత ప్రభుత్వం ధరణితో పాటు వీఆర్‌వో వ్యవస్థను తొలగించిన విషయం తెలిసిందే. దీంతో గ్రామ రెవెన్యూ పాలన వ్యవస్థ లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో భూ భారతి చట్టాన్ని ప్రవేశ పెడుతుండడంతో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునర్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ప్రతీ రెవెన్యూ గ్రామానికి గ్రామపాలన అధికారితో పాటు లైసెన్స్ సర్వేయర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం జీపీవోలను నియమించనున్నారు. గతంలో వీఆర్‌వోలుగా పని చేసిన, అర్హత కలిగిన వీఆర్ఏల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వారికే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఆలోచించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో 473 మంది జీపీవోలు నియామకమయ్యే అవకాశాలు ఉన్నాయి. జీపీవోలతో పాటు సర్వేయర్లను సైతం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లాలో ఇప్పటికే ప్రైవేట్ సర్వేయర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను నియమిస్తే సర్వే సమస్యలు పరిష్కారం అవుతుందని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రేపటితో ముగియనున్న సర్వేయర్ల దరఖాస్తు గడువు

భూ భారతి అమలులో భాగంగా రాష్ట్రంలో ఐదు వేల మందికి సర్వేయర్లుగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన వారు ఈనెల 17వ తేదీలోగా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ సూచించారు. 60 శాతం మార్కులతో గణితం సబ్జెక్టుగా కలిగిన ఇంటర్ పూర్తయినవారు, ఐటీఐ (డ్రాఫ్ట్‌మెన్ సివిల్), డిప్లొమా, బీటెక్ సివిల్, తత్సమాన అర్హతలు కలిగిన పాత సర్వేయర్లతో పాటు, కొత్త అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అలా దరఖాస్తు చేసుకున్న వారికి మే 26 నుంచి జూలై 26 వ తేది వరకు శిక్షణ ఇవ్వనున్నారు. రెవెన్యూ పరిపాలనకు తోడుగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖ ద్వారా ఈ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వబోతున్నారు.


లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలను అందిస్తున్న షబ్బీర్‌అలీ

రాష్ట్రం అప్పుల్లో ఉన్నా..
పేదలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, మే 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం అప్పుల్లో ఉన్నా పేదలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో భిక్కనూరు లక్ష్మీ, చిట్యాల రాజమణిలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడంతో పాటు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నమల్లారెడ్డి గ్రామంలో హాత్‌సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి అకాల వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలించి ప్రభుత్వం ఏర్పడగానే ఇందిరమ్మ ఇళ్లను లక్ష్మీ, రాజమణిలకు అందిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలను అందించి పనులను ప్రారంభించామని తెలిపారు. వారితో పాటు భిక్కనూరు రేఖ శ్రీకాంత్‌లకు కూడా ఇల్లు కట్టిస్తామని తెలిపారు. శాసనమండలి ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆలస్యమైందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం అయిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా లేదంటే వర్చువల్ గా గృహ ప్రవేశానికి హాజరవుతానని చెప్పినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను తప్పదని మడమ తిప్పదని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించిన కేసీఆర్ ఫాంహౌస్‌లో పడుకుని ఇది చేయలేదు అది చేయలేదని ప్రజల్లోకి అసత్యాలను తీసుకెళ్తున్నారని అన్నారు. మీలా స్కాములు, కమీషన్లు, కబ్జాలు చేసి కుటుంబ అభివృద్ధి, పార్టీ నాయకుల అభివృద్ధి కాకుండా పేద ప్రజల అభివృద్ధికి పాటు పడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గానికి 3,028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ చందర్‌నాయక్, ఆర్డీవో వీణ, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అదుపు చేసేదెవరో..!?

- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా.. పట్టించుకోని పాలకులు, అధికారులు
- ప్రభుత్వ విధివిధానాలు మారినా ఇసుక మాఫియాలో రాని మార్పు


7

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగేనా!?

- నిర్మాణానికి ముందుకు రాని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు
- పెరిగిన ఇళ్ల నిర్మాణ వస్తువుల ధరలు
- ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలు సరిపోవని లబ్ధిదారుల ఆవేదన


7

అధ్వానంగా మారిన కొలిప్యాక్ బీటీ రోడ్డు

- రోడ్డుపై భారీ గుంతలు
- ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు, వాహనదారుల ఆవేదన
- పట్టించుకోని జిల్లా అధికారులు


7

ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలి

• కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సదాశివనగర్, మే 15(ఆంధ్రజ్యోతి): వరి ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసి వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని అడ్లూర్ - ఎల్లారెడ్డి సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుస్తుగా చేయాలన్నారు. వర్షం కారణంగా ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లిఖార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రాంమోహన్, ఎంపీడీవో సంతోష్‌కుమార్, తహసీల్దార్ గంగాసాగర్, రైతులు పాల్గొన్నారు.


అడ్లూర్ ఎల్లారెడ్డిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కాళేశ్వరం ప్యాకేజీ పనులకు రూ.23.15 కోట్ల నిధుల మంజూరు

కామారెడ్డి టౌన్: కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం రూ.23.15 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో నీటి పారుదల సీఈవో శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈఈ మల్లేష్‌లు కలిసి భూ సేకరణ పనులపై కలెక్టర్‌తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డు స్టేజీలో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజీలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీకి తీసుకువెళ్లడానికి ఆర్‌డీవోకు సూచి స్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతీ కేసులో వేగవంతంగా దర్యాప్తు జరగాలి

• ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, మే 15(ఆంధ్రజ్యోతి): ప్రతీ కేసులో నాణ్యత, వేగవంతమైన దర్యాప్తు జరగాలని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని, ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా విజిబుల్ పోలిసింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు నరసింహారెడ్డి, చైతన్యారెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన కేంద్ర బృందం


పొల్కంపేటలో ఆయుష్మాన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

లింగంపేట, మే 15 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని మోతె, పొల్కంపేటలలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను కేంద్ర బృందం (నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) వారు పరిశీలించారు. దేశంలో ప్రజారోగ్య సేవల నాణ్యతను పెంచేందుకు ఆయుష్మాన్ కేంద్రాల్లో అందుతున్న సేవలను పరిశీలించి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించి మరింత నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ బృందం కేంద్రానికి సిఫార్సు చేస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో డీక్యూఎంఎస్ రాధిక, డీపీవో పద్మజ, దిఖ్యం, జహీరా, ఫరీదా, యాదగిరి, గణేష్, రాజేశ్వరి, ఎలిజబిత్, విజయకుమారిలతో పాటు సిబ్బంది ఉన్నారు.

గ్రంథాలయానికి ఫర్నిచర్ వితరణ


గ్రంథాలయానికి ఫర్నిచర్‌ను అందజేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, మే 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గల శాఖ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి దాతల సహకారంతో గురువారం ఫర్నిచర్‌ను సమకూర్చారు. 15 ఎస్ టైప్ కుర్చీలు, ఐదు రైటింగ్ కుర్చీలు, 15 ప్యాడ్స్ పోటీ పరీక్షలకు సంబంధించినవి నిరుద్యోగుల కోరిక మేరకు అందించినట్లు చెప్పారు. శాఖ గ్రంథాలయానికి ఫర్నిచర్ కొరతను తీర్చినందుకు నిరుద్యోగులు జిల్లా చైర్మన్ చంద్రకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా..
బెల్టుషాపుల నిర్వహణ

- 24 గంటలు అందుబాటులో మద్యం
- కల్లు కంపౌండ్‌లు, బహిరంగ ప్రదేశాల్లో సిట్టింగ్‌లు
- పట్టించుకోని జిల్లా అధికారులు



భిక్కనూరు, మే 15(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని చాలా గ్రామాల్లో బెల్టు షాపులను జోరుగా నిర్వహిస్తున్నారు. బెల్టుషాపుల్లో తెల్లవారు జాము నుంచి మొదలై అర్ధరాత్రి వరకు మద్యం పుష్కలంగా లభిస్తోంది. ఉదయం వైన్స్‌లు తెరవకముందు నుంచే ఆయా గ్రామాల్లో బెల్టుషాపుల ఎదుట మందుబాబులు క్యూకడుతున్న పరిస్థితి ఉంది. ఏ రాత్రి వెళ్లినా బెల్టుషాపు తలుపుతడితే చాలు ఏ బ్రాండ్ కావాలంటే ఆ బ్రాండ్ మద్యం దొరుకుతున్న పరిస్థితి ఉంది. గ్రామాల్లో విచ్చలవిడి బెల్టుషాపుల నిర్వహణతో చాలా మంది ముఖ్యంగా యువకులు మద్యానికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో వైన్స్ ఉన్న బెల్టుషాపులు మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చెందుతుండడం విశేషం. దీంతో పాటుగా పలు గ్రామాల్లో కిరాణా దుకాణాలు, హోటళ్లలో ఈ బెల్టుషాపులను నిర్వహిస్తూ మద్యం ప్రియులు ఎక్కడికి మద్యం తీసుకురమ్మంటే అక్కడికి మద్యం, స్నాక్స్ రొట్టెలు, ఇతరితర వంటకాలను వండి తీసుకెళ్లి ఇస్తున్నారు. దీనికి కిలో చికెన్ వండిస్తే ఒక రేటు, మక్కరొట్టెకు ఒక రేటు చొప్పున తీసుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా వైన్స్ పర్మిట్లలాగా సిట్టింగ్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. మద్యం సీసాపై 90 ఎంఎల్‌కు ఒక రేటు, క్వార్టర్‌కు ఒక రేటు, ఆఫ్‌కు ఒక రేటు, ఫుల్‌కు ఒక రేటు, బీరుకు ఒక రేటు చొప్పున ప్రింట్ రేటుపై ఎక్కువ తీసుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో ఈ బెల్టు షాపులను నాయకుల అండతో కొందరు నిర్వహిస్తుంటే అధికారుల అండతో మరికొందరు నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లోనైతే ఏకంగా వీడీసీల ఆధ్వర్యంలోనే వేలం పాట నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది.

24 గంటలు అందుబాటులో మద్యం

ఈ బెల్టు షాపుల్లో ఏటీఎం లాగానే ఎనీటైం మందు దొరుకుతుంది. వైన్స్ ఇంకా తెరవలేదనో, రాత్రి వైన్స్ టైం అయిపోయిందనో, వైన్స్‌లు బంద్ ఉన్నాయనో చింతించాల్సిన పనే లేదు. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఎప్పుడు బెల్టుషాపు తలుపు తడితే చాలా మనకు కావాల్సిన మద్యం, మద్యంతో పాటుగా అందులోకి వాటర్ బాటిల్ లేదా వాటర్ ప్యాకెట్, గ్లాసులు, స్నాక్స్ అన్ని లభిస్తాయి. ఈ విషయం పోలీసులకు, ఎక్సైజ్ సిబ్బందికి తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

• ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు

గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. గ్రామాల్లో తమ సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఎవరైనా గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న వారిపై ఇటీవలే కేసులు నమోదు చేసాం. దాబాల్లో, కల్లు కంపౌండ్‌లలో సైతం సిట్టింగ్‌లు పెడితే ఉపేక్షించేది లేదు, ఎంతటివారైనా చర్యలు తీసుకుంటాం.

కల్లు కంపౌండ్‌లు, బహిరంగ ప్రదేశాల్లో సిట్టింగ్‌లు

మద్యం బహిరంగంగా ఎక్కడ పడితే అక్కడ లభిస్తుండటంతో మద్యం ప్రియులు ఎక్కువగా కల్లు కంపౌండ్‌లను అడ్డాలుగా చేసుకుంటున్నారు. కల్లు కంపౌండ్‌లలో యథేచ్ఛగా సిట్టింగ్‌లు చేయడం కారణంగా చాలా సందర్భాల్లో గొడవలు జరుగుతున్నాయి. దీంతో కల్లు కంపౌండ్ల ముందు నుంచి పోవా లంటేనే ప్రజలు ముఖ్యంగా మహిళలు జంకుతున్నారు. కల్లు దుకాణాల్లో మద్యం తాగొద్దని ఎక్సైజ్ అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా యథేచ్ఛగా మద్యం సిట్టింగ్‌లను చాలా దుకాణాల్లో పోత్సహిస్తున్నారు.

పలు గ్రామాల్లో బహిరంగ వేలం

మండలంలోని పలు గ్రామాల్లో మద్యం దుకాణాల నిర్వాహణకు వీడీసీల ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. ఈ వీడీసీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో లక్షల రూపాయలకు బెల్టుషాపులను సొంతం చేసుకుని మందు బాబుల నుంచి నిర్వాహకులు ప్రతీ బాటిల్‌పై అధిక డబ్బులను వసూలు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కొందరు పోలీసు, ఎక్సైజ్ అధికారుల, నాయకుల అండదండలతో ఈ బెల్టుషాపులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

భిక్కనూరులో కేసులు నమోదు చేశాం

• ఎస్సై ఆంజనేయులు, భిక్కనూరు

మండలంలో బెల్టుషాపులపై కొరడా ఝులిపించడం జరుగుతుంది. ఇటీవల భిక్కనూరు మండలంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేశాం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, మద్యం తాగి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవు.

పెర్కిట్‌లో పట్టుబడ్డ దొంగలు

● 12 తులాల రెండు గ్రాముల బంగారు ఆభరణాలు.. రెండు బైకులు, ఒక ట్రాక్టర్ స్వాధీనం
● వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య



ఆర్మూర్‌లో వివరాలు వెల్లడిస్తున్న సీపీ సాయిచైతన్య

ఆర్మూర్ టౌన్, మే15 (ఆంధ్రజ్యోతి):మున్సిపల్ పరిధిలో పెర్కిట్ 44వ జాతీయ రహదారి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు దొంగలు పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు. గ్రామాల్లో అనుమానితులు తిరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సాయిచైతన్య తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక పోలీసుస్టేషన్‌లో వరుస దొంగతనాల కేసులలో నిందితుల వివరాలు తెలియజేస్తూ మండలంలోని ఫత్తేపూర్ గ్రామం బొబ్బిలిలక్ష్మీ ఫిర్యాదు మేరకు గురువారం అనుమానితులను అరెస్టు చేసి విచారించగా దొంగతనాలు ఒప్పుకోవడం జరిగిందని మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ సాహెబ్ రావు పికేవాడ్, గోరే కేశవ్ సురేష్, పుర్భాజీ బాలాజీ ఇర్లేవాడ్, రాజు అప్పవార్ పీటేవార్, నిర్మల్ జిల్లాకు చెందిన ఎలిశెట్టి శ్రీనివాస్‌లను అరెస్టు చేసి వారివద్ద నుంచి 12 తులాల రెండు గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు బైక్‌లు, ఒక ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌హెచ్ వోలు సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, ముప్కాల్ ఎస్సై రజనీకాంత్, క్రైం పార్టీ సిబ్బందిలతో కలిసి నేరస్తులను పట్టుకోవడంలో టీంలుగా ఏర్పడి కృషి చేశారని తెలిపారు. నేరస్తులు గత కొన్ని రోజుల నుంచి బతుకు తెరువు కోసం నిర్మల్ జిల్లాలోని మంజులాపూర్ గ్రామానికి వచ్చి కూలీ పని చేసుకుంటు జీవిస్తున్నారు. కుటుంబ పోషణకు డబ్బులు సరిపోక దొంగతనాలకు అలవాటు పడి తమవద్ద ఉన్న బైక్‌లపై తిరుగుతూ ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలను టార్గెట్ చేసుకొని మెడలో గల బంగారు చైన్‌లను తెంపుకుని వెళ్తుంటారని ఆర్మూర్, ముప్కాల్, సారంగపూర్, భైంస, జక్రాన్‌పల్లి మండలాలతో పాటు మెట్‌పల్లిలో వరుస దొంగతనాలు చేసి మహారాష్ట్రకు పారిపోయారని మరో ఇద్దరు నిందితులు విజయ్, దండేవాడ్ బాబులు పరారిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్‌కానిస్టేబు ల్లు నరేందర్, సుదర్శన్, కానిస్టేబుల్‌లు హరీష్, అనిల్, అశోక్‌లకు రివార్డులు ఇచ్చి అభినందించారు.

కొడిచర్లలో కల్లు దొరకక కల్లు ప్రియుల ఆందోళన



కొడిచర్లలో ఆందోళన చేస్తున్న కల్లుప్రియులు

కోటగిరి,మే15(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో గురువారం కల్లు దుకాణం ఎదుట కల్లు ప్రియులు ఆందోళనకు దిగారు. గ్రామంలో రెండు రోజుల నుంచి కల్లు విక్రయాలు నిలిపివేయడంతో కల్లు ప్రియులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటూ వాపోయారు. గ్రామంలో కల్లు వ్యాపారం నిర్వహించే వ్యక్తుల మధ్య చిన్నపాటి తగద తలెత్తడంతో కల్లు విక్రయాలు నిలిపివేశారు. రోజు కల్లు తాగే కల్లుప్రియులు కల్లు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. నిద్ర రావడం లేదని, భోజనం చేయాలనిపించడం లేదని, మరి కొందరు స్పృహతప్పి పడిపోయే పరిస్థితి ఉందని గ్రామస్థులు తెలిపారు. రోజు కల్లుతాగే వ్యక్తులు అస్వస్థతకు గురవుతుండడం ఆందోళన కలిగిస్తుంది. కల్లు దుకాణం తెరవాలని కల్లు ప్రియులు కోరుతున్నారు. గ్రామంలో కల్లు మాముల ముగ్గురు వ్యక్తుల చేతిలో ఉండగా వారి మధ్య నెలకొన్న విభేధాలే కల్లు దుకాణం బంద్ కావడానికి కారణమని తెలుస్తుంది.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత



బాధితుడికి సోహెల్‌కు సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై చంద్రమోహన్

రెంజల్,మే15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన ఎస్‌కే సోహెల్ గత కొన్ని రోజుల క్రితం తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించిన సోహెల్ రెంజల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను ట్రెస్ చేసి గురువారం బాధితుడికి ఎస్ఐ చంద్రమోహన్ అందజేశారు. సెల్‌ఫోన్‌ను అందజేయడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అందించినందుకు ఎస్ఐ చంద్రమోహన్, కానిస్టేబుల్ గణేష్‌కు, పోలీసు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

'కార్యకర్తల సమిష్టి కృషితో విజయం సాధిస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బోధన్‌రూరల్,మే15(ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సమిష్టి కృషితో వచ్చే మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధిస్తామని, మున్సిపల్ చైర్మన్ సీటును కైవసం చేసుకుంటామని బోధన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో పని చేయాలన్నారు. దేశం కోసం, ధర్మకోసం బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పసులోటి గోపికిషన్ పూర్తిస్థాయి పట్టణ కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా యోగిరాజ్ వైద్య, శ్రీధర్, రవీందర్, గౌడుగు దివ్య ధర్మపురి, గాదె సందీప్, ప్రధాన కార్యదర్శులు రాజులదేవి పవన్ కుమార్, మిర్జాపూర్ అరవింద్, కార్యదర్శులు నిమ్మ శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్, భార్గవి స్వప్నిల్, శివరాజ్, కోశాధికారిగా పుప్పాల స్వర్ణలత వేణులతో పాటు 34మంది కార్యవర్గసభ్యులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గౌడుగు ధర్మపురి, ఏనుగంటి గౌతం గౌడ్, కందికట్ల శ్రీనివాస్, ఏశాల సురేందర్, గుంత గంగాధర్, పుప్పాల వేణు, చింతాకుల లోకేష్ గౌడ్, సాగర్ గౌడ్, కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

● వ్యవసాయ శాస్త్రవేత్త సాయిచరణ్



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న శాస్త్రవేత్త

మాక్లూర్, మే15 (ఆంధ్రజ్యోతి): రైతులు పంటను చీడపీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందులను విచక్షన రహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కీటక శాస్త్రవేత్త సాయిచరణ్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మాక్లూర్ రైతు వేదికనందు ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచరణ్ మాట్లాడుతూ పొలంలో లింగార్షక బుట్టలను అమర్చడం, పసుపు నీలంరంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచుకొన పురుగు యొక్క ఉద్రితి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించుకోవాలన్నారు. పంటలలో అవసరం మేరకు నత్రజని ఎరువులు వేసుకొని పంటసాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రశాంతి మాట్లాడుతూ పంటకు సాగునీరు అవసరం మేరకు అందించాలి, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. అధిక రసాయనాల వాడకం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యలు వివరించారు. ఏడీఏ విజయలక్ష్మీ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వేసవిలో దుక్కులు చేసుకోవాలని పంటపై వేపసంబందమైన మందులు పిచికారి చేసుకోవా లని విత్తనాన్ని, మందులు కొన్నతర్వాత వాటికి సంబందించిన బిల్లులను పంటకాలపు పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పద్మ, పశువైద్యాధికారి ఉమమ సాహేద్, విత్తనాధికారి అశోక్, సీపీసీఎస్ భూరోల్ల అశోక్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావుతో పాటు వ్యవసాశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష సంఘాల నాయకులు

పెర్కిట్ , మే15 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని సీపీఐ ప్రాంతీయ కార్యాలయంలో నాయకులు సమావేశం నిర్వహించారు. మే 20న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలి పారు. ఏఐటీయూసీ నాయకులు ఆరెపల్లి సాయిలు, సీఐటీయు నాయకు డు వెంకటేశ్, ఐఎఫ్‌టీయు నాయకులు శివాజీ మాట్లాడుతూ శ్రమను నమ్ముకున్న కార్మికులను రోడ్డుపాలు చేస్తు కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విదానాల పేరుతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయకుండా బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, రైల్వే, విమానయాన సంస్థలను కార్పొరేట్ చేతుల్లో పెడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించునున్నా సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, శీను, భూమన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20వ తేదిన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు విఠల్ గౌడ్ కోరారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో కార్మిక చట్టాలను తుంగలో తొక్కి అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. కార్మికుల జీతాలు మాత్రం పెరగలేని స్థితిలో ఉన్నాయన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు మరణశాసనం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదిన జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సాయిలు, వీరేశం, రాజు, గోపి, రాములు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: పొతంగల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్మికులు సార్వత్రిక సమ్మె నోటీసు అందించారు. ఈ నెల 20వ తేదిన దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా నోటీసు అందించామని పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు అర్జున్ తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

● కోటగిరి మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లింగం, గంగవ్వ, బాలమణి, లక్ష్మి, లింగవ్వ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్, మే15 (ఆంధ్రజ్యోతి): జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గురువారం టీయుసీఐ ఆధ్వర్యంలో మండలంలోని లక్కోర, కొత్తపల్లి గ్రామాలలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీయుసీఐ జిల్లా నాయకులు అర్వింద్ మాట్లాడుతూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 139 సంవత్సరాల క్రితం కార్మికులు కొట్లాడి 8 గంటల పనిదినాన్ని సాధించుకుంటే దేశప్రదాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పనిచేస్తున్న కార్మికులకు 10 నుండి 12 గంటల వరకు పెంచడం సరైంది కాదని, కార్మిక వ్యతిరేక విదనాలను ఉపసంహారించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ బ్యాకర్స్ కార్మికులు గంగాధర్, లింబాద్రి, అన్వర్, పద్మ, హేమలత, సాయన్న, రాజేందర్, ఆనంద్, జ్యోతి, మనిష, కావేరి, మురళి పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్, మే15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్నా సార్వత్రిక సమ్మె పోస్టర్లను గురువారం ఆర్మూర్ పట్టణంలో ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల వాగ్ధానాలను విస్మరించి కార్మికులు పోరాడి సాధించుకున్నా హక్కులను కాలరాస్తు కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికులందరికి సామాజిక చట్టాలను అమలు చేయాలని 26వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నా సార్వత్రి సమ్మెకు జాతీయ కార్మిక సంఘాల పిలుపును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూమన్న, ఉపాధ్యక్షుడు సూర్య శివాజీ, మల్లికార్జున్, శివకుమార్, జేపీ గంగాధర్, పోశెట్టి, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధించిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలుశిక్ష

● రూ.1500 జరిమానా

రెంజల్,మే15(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా గ్రామానికి చెందిన బండారి కృష్ణవేణికి 2012సంవత్సరంలో హంగర్గ గ్రామానికి చెందిన బండారి సుభాష్‌తో వివాహం జరిగింది. వివాహ అనంతరం భార్య కృష్ణవేణిని సుభాష్ మానసికంగా, శారీరకంగా హింసించడంతో పాటు అదనపు కట్నం కోసం వేధించి రెండో వివాహం చేసుకున్నాడు. రెండవ వివాహం ఎందుకు చేసుకున్నాడని భార్య కృష్ణవేణి అడుగగా వేధింపులు ఎక్కువ చేయడంతో బాధలు భరించలేక కృష్ణవేణి 2016సంవత్సరంలో రెంజల్ పోలీసులకు భర్త సుభాష్‌పై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు కేసు విచారణ గురువారం బోధన్ అడిషనల్ జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయాధికారి సాయిశివ తీర్పు వెలువరించారు. నిందితుడికి మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.1500 జరిమాన విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ



ఎడపల్లిలో జీలుగ విత్తనాలను అందిస్తున్న పోల మల్కారెడ్డి

ఎడపల్లి, మే15(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ శాఖ, సహకార సంఘం ద్వారా 50 శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలను అందిస్తుందని, 30కిలోల బస్తా రూ.4275.00లకు గాను 50 శాతం సబ్సిడీ రూ.2138.00లను ప్రభుత్వం భరించడంతో రైతు ఒక బస్తాకు రూ. 2138.00చెల్లించాలని తెలిపారు.ఎడపల్లి సహకార సంఘంలో 167 బస్తాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు తమ పట్టా పాస్ బుక్‌తో పాటు ఆధార్ కార్డు తీసు కొచ్చి డబ్బులు చెల్లించి జీలుగ విత్తనాలు తీసుకెళ్లాలని కోరారు. 5 ఎకరా లకు రెండు బస్తాలు, రెండున్నర ఎకరాలకు ఒక బస్తా మాత్రమే ఇవ్వబడుతుందని రైతులు గమనించాలన్నారు. ఒక రైతుకు రెండు బస్తాలు మాత్రమే పరిమితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు బొబ్బిలి శ్రీనివాస్, కిషోర్, రాజారాం, రైతులు నాయిడి పోతన్న, బంజ కామప్ప, దూస గంగాధర్, ప్రసాద్ ఉన్నారు.

నవీపేట: నవీపేట సొసైటీలో గురువారం సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. నవీపేట సొసైటీలో 30కిలోల బరువు ఉన్న 333సంచుల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పాలకవర్గం సభ్యులు తెలిపారు. 50శాతం సబ్సిడీతో ఒక్కొక్క జీలుగ బస్తాను రైతులకు రూ.2137.50లకు అందజేయడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అబ్బన్న, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, సొద శ్రీనివాస్, కాంతం, గణేష్, బాల గంగాధర్, గోపి, సాయిబాబా, గౌతం, ఏఈవో సుప్రియ తదితరులున్నారు.మండలంలోని నాళేశ్వర్‌లో గురువారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు, ఏవో నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

నేడు పొతంగల్‌లో జీలుగ విత్తనాల పంపిణీ

కోటగిరి:పొతంగల్ సహకార సంఘంలో శుక్రవారం నుంచి 50శాతంరాయితీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి నిశిత తెలిపారు.అవసరమైన రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకువచ్చి విత్తనాలు తీసుకోవాలని సూచించారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ, మోతె గ్రామాల్లోని వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వ సరఫర చేసిన 50 శాతం సబ్సిడిపై జీలుగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఏవో శృతి తెలిపారు. పచ్చల నడ్కుడ సొసైటీలో ఉదయం 8గంటల నుండి, మోతె సొసైటీలో ఉదయం 9 గంటల నుంచి జీలుగా విత్తనాల పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు తమ పట్టాపాస్‌బుక్ జిరాక్స్ తీసుకుని రావాలన్నారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఆయాసొసైటీల పరిధిలోని రైతులు వినియోగించు కోవాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి



వేల్పూర్‌లో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి మార్క్‌అవుట్ చేస్తున్న అధికారులు

వేల్పూర్, మే15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీడీవో బాలకిషన్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారుల జాబిత కార్యదర్శుల వద్ద ఉన్నందున ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జగ్రత్త పడాలని కార్యదర్శులకు సూచించారు. మండలంలో మండటికింద 407 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. గురువారం మోతే, వేల్పూర్ గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్ల నిర్మా ణాలు జరుగాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలలో సందేహాలు ఉంటే జిల్లా హౌజింగ్ అధికారులను సంప్రదించాలన్నారు.

● ఇళ్ల నిర్మాణ స్థలాల పరిశీలన

వేల్పూర్ మండలంలో 407 ఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యాయని అందులో భాగానే మోతే వేల్పూర్ గ్రామాలలో ఇండ్ల స్థలాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, ఎంపీడీవో బాలకిషన్, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి లబ్దిదారులతో మాట్లాడుతూ సకాలంలో ఇంటి నిర్మాణాల పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటినిర్మాణాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్, రాజేందర్, నరేందర్, రమణ, గంగయ్య, రాజేశ్వర్, భగవన్‌దాస్, రవికాంత్, సురేష్, చరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్: బీమ్‌గల్ మండలం మెండోర, బాబానగర్ గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంపీ డీవో సంతోష్‌కుమార్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు 472 మంజూరయ్యాయని అన్నారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, రమ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు గురువారం మంజూరు పత్రాలను గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్‌ఆనంద్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాలను నియమ నిబంధల ప్రకారం వెంటనే నిర్మించుకుని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పోచారం

వర్ని,మే15(ఆంధ్రజ్యోతి): రూ.258కోట్లతో నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఒక టీఎంసీ కెపాసిటీతో రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను మరింత వేగంగా జరిపించాలని రాత్రింబవళ్లు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు 24గంటలు అందుబాటులో ఉంటూ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపం చోటు చేసుకుంటే అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని తేల్చి చెప్పారు. 14వేల ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరు అందించడమే నా జీవిత ఆశయంగా పోచారం పేర్కొన్నారు. అనంతరం వర్ని వద్ద రూ.10.70కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 30పడకల ఆసుపత్రి నిర్మాణం, జాకోర ఎత్తిపోతల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

అనుమతులతో తరలిస్తున్న వాహనాలను అడ్డుకోవద్దు



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంఐఎం నాయకులు

బోధన్‌రూరల్,మే15(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎంఐఎం పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ వస్తున్నందున కొంతమంది అనుమతితో తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎద్దులను తరలించే క్రమంలో వాహనాలను అడ్డుకుని ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహనసదస్సులు ఏర్పాటు చేయాలని బక్రీద్ పండుగ కోసం ఎద్దులను తరలించే వాహనాలను అడ్డుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోధన్ పట్టణ సీఐకి వినతిపత్రం అందించారు.

భూసర్వేయర్ ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

మోర్తాడ్, మే 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అకాడమి ఆఫ్ ల్యాండ్ ఇన్‌ఫర్మేషన్, మేనేజ్‌మెంట్ నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు చేసుకోవాలని మండల తహసీల్దార్ క్రిష్ణ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మీసేవా కేంద్రాలలో తమ దరఖా స్తులు చేసుకోవాలన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో గణితశాస్త్రం అంశంగా ఉండాలని కనీసం 60శాతం మార్కులు కలిగి ఉండాలని, ఐటీఐ డ్రాఫ్ట్‌మెన్ డిప్లోమ, బీటెక్ స్కిల్ అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు పారాలు ఈనెల 17వరకు మీసేవా కేంద్రాల ద్వారా వంద రూపాయలు చెల్లించి పొందాలని, దరఖాస్తులు చివరి తేదీ ఈనెల 17న మీసేవా కేంద్రాలలో సమర్పించాలని తెలిపారు. ఓసీ అభ్యర్థులకు 10వేలు, బీసీ అభ్యర్థులకు 5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 2500 శిక్షణ ఫీజు చెల్లించవల్సి వస్తుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ కోరారు.

అధికారులు సమయపాలన పాటించాలి



ఎడపల్లి మండల అధికారులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి

ఎడపల్లి, మే15(ఆంధ్రజ్యోతి): మండలంలో పనిచేసే వివిధ స్థాయి అధికారులు సమయ పాలన పాటించి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రూర్బన్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మాడ్రన్ డంపింగ్ యార్డును, కంపోస్టు షెడ్‌ను పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి నర్సరీని నిర్వహిస్తున్న తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎడపల్లి గ్రామ పంచాయితీని సందర్శిం చడం జరిగిందని, దాంట్లో భాగంగా పచ్చదనం, స్వచ్ఛదనంలో భాగంగా శానిటేషన్ యాక్టివిటీస్‌ను,కంపోస్టుషెడ్‌ను, ప్లాస్టిక్ వేస్ట్ మ్యానేజ్ మెంటు యూనిట్‌ను, నర్సరీని పరిశీలించామని, వీటి పనులు సక్రమంగా అమలు చేస్తున్నారో లేదో తెలుసుకోవడం జరిగిందన్నారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీటిని అందించాలని సూచించారు. శానిటేషన్‌ను రోజు తప్పించి రోజు నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఎల్‌పీఓ నాగరాజు, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మర్మోహన్ శాస్త్రి, కార్యదర్శి నాగరాజు, సిబ్బంది దత్తు ఉన్నారు.

సామాజిక తనిఖీ వివరాల వెల్లడి



మాట్లాడుతున్న డ్వాక్రా పీడీ సాయగౌడ్

భీమ్‌గల్ రూరల్, మే 15(ఆంధ్రజ్యోతి):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరి గిన పనులపై 16న విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక గురువారం మండల పరిషత్ కార్యాల య సమావేశ మందిరం లో వివరాలను వెల్లడించారు. మండలంలోని 27 గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామాల్లో నిర్వహించిన ఉపాధిహామి పథకం ద్వారా చేసిన పనుల గురించి, ఖర్చు చేసిన నిధుల గురించి ప్రజా వేదికలో అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా పిడి సాయగౌడ్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ సామాజిక తనిఖీలో ఏఏ గ్రామాల్లో ఎంత మేరకు తప్పిదాలు చోటు చేసుకున్న వివ రాలను సమాజిక బృందాలు అధికారులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి మైసల నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీని వాస్ రావు, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, ఉపాధిహామి ఏపీవో నర్సయ్య, సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ రమేష్ పాల్గొన్నారు.



పిట్లం ఎక్స్ రోడ్డులో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు



పిట్లం - నర్సింగరావుపల్లి ఎక్స్ రోడ్డు కూడలి ఇదే

నిజాంసాగర్‌కు హైదరాబాద్ బస్సులు కరువు

● ప్రయాణికుల అవస్థలు

నిజాంసాగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): పేరు గొప్ప.. ఊరు దిబ్బ అనే చందంగా మారింది నిజాంసాగర్ బస్ స్టేషన్ పరిస్థితి. ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు వయా సంగారెడ్డి మీదుగా వెళ్తారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు రాష్ట్ర రాజధానికి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. నిజాంసాగర్-హైదరాబాద్ వయా సంగారెడ్డి మెదక్ జిల్లా ఏళ్ల కిందట ఎన్నో బస్సు సర్వీసులు నడుస్తూ ఉండేవి. రాష్ట్ర రాజధానికి ప్రతినిత్యం దాదాపు మూడు వేల మంది వెళుతూ ఉండేవారు. ఆర్టీసీ అధికారులు 1992 నుంచి సంగారెడ్డి మీదుగా హైదరాబాద్‌కు బస్సు సౌకర్యాన్ని రద్దు చేశారు. నిజాంసాగర్ ప్రాంగణానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు వస్తుంటారు. ప్రయాణికులు జోగిపేట్ సంగారెడ్డి, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్ ప్రాంతాలకు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్ నారాయణఖేడ్ డిపోలో చెందిన బస్సులను జుక్కల్, బిచ్కుందలకు బస్సులో జాతీయ రహదారిపై నుంచి నడుపుతూ ఉంటారు. ఈ బస్సులు నిజాంసాగర్‌కు రాకపోవడంతో ప్రయాణికులు సంగారెడ్డి, పటాన్‌చెరువు, బీహెచ్ఈఎల్ ప్రాంతాల వివరాలు అంటే జాతీయ రహదారి కూడా లేదు. పిట్లం ఎక్స్ రోడ్ వద్దకు వెళ్లి ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూస్తూ ఉంటారు. రహదారి వెంటనే ఆర్టీసీ అధికారులు పిట్లం కూడలిలో బస్టాండ్ నిర్మాణం చేయకపోవడంతో ప్రయాణికులు చెట్ల కిందనే వేచి ఉంటున్నారు. బస్సులను నిజాంసాగర్‌కు వచ్చి పోయేలా చర్యలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. నిజాంసాగర్ నుంచి వయా సంగారెడ్డి జిల్లా హైదరాబాదుకు ప్రతినిత్యం రెండు వేల మంది ప్రయాణికులు వెళుతూ ఉంటారు. ఇప్పటికైనా పాలకులు, అధికారుల స్పందించి హైదరాబాద్ నారాయణఖేడ్ డిపో బస్సులను నిజాంసాగర్ వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

రాగులకుంట హాంఫట్

● 9 ఎకరాల శిఖం భూమి కబ్జా ● మత్తడి, కాలువల ధ్వంసం ● అధికారుల్లో చలనం కరువు



కబ్జాకు గురవుతున్న రాగుల కుంట

భీమ్‌గల్, మే 15 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి జీవనాధారమైన చెరువుల పూర్వ వైభవాలకు ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందిస్తుంటే వాటిని కాపాడాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ ఉమ్మడి శాఖల అధికారుల పర్యవేక్షణ లోపించడంతో చెరువులను యథేచ్ఛగా కబ్జాలు చేసుకుంటూ అక్రమంగా పట్టాలు చేయించుకుంటున్నారు. పట్టాలు చేయించడంలో రెవెన్యూ అధికారులు సదరు కబ్జా రాయుళ్ల వద్ద ముడుపులు దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. చెరువులకు అనుసంధానంగా ఉన్న కాలువలు చెరువుల కబ్జాలకు గురవడంతో చెరువులు ఉనికిని కోల్పోవడంతో ఆయకట్టు రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని బెజ్జోర రోడ్డులో 1256 సర్వే నంబర్‌లో రాగులకుంట పూర్తి విస్తీర్ణం 19 ఎకరాల 5 గుంటలు చెరువు ఆయకట్టు ఎకరాలు చెరువు పై భాగంలో ఎకరాల పట్టా భూములు ఉండేది. కానీ ప్రస్తుతం ఆ చెరువులో పది ఎకరాల శిఖం భూమిమాత్రమే మిగిలి ఉంది. ఈ చెరువుపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో తొమ్మిది ఎకరాలు చెరువు భూమిని ప్రతీ సంవత్సరం కొంత భూమిని కబ్జా చేస్తూ వస్తున్నారు. కానీ ఏ ఒక్క అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో ఆ కబ్జా భూమి నీటిలో మునిగిపోవడం తో నీటిని తూము ద్వారా వృథాగా రాత్రి వేళలో వదులుతున్నారు. దీనివల్ల ఆయకట్టు రైతులు వేసుకున్న పొలాలు సర్వనాశనం అవుతున్నాయన్నారు.



ధ్వంసమైన మత్తడి



శిఖం భూమి చదును చేసిన దృశ్యం

మత్తడి ధ్వంసం

చెరువుపై భాగంలో వర్షాలు కురిసినప్పుడు నీటిని నిలువ చేసేందుకు నిర్మించిన మత్తడిని సైతం ధ్వంసం చేయడంతో వర్షాకాలంలో నీరంతా చెరువులోకి రాకుండా వృథాగా పోతుంది. పైగా మత్తడి నుంచి చెరువు వరకు ఉన్న కాలువ కూడా కబ్జాకు గురవుతుంది. గతంలో ఈ చెరువుకు రెవెన్యూ కార్యాలయం ద్వారా ఒక కాందారు చెరువు ఆలన పాలన చూసేవారు. కానీ కొన్ని సంవత్సరాలుగా ఆయనను కూడా తొలగించడంతో ఈ చెరువు నిర్వాహనే గాలికి వదిలేశారు. ఫలితంగా చెరువు నామ రూపాలు లేకుండా పోతుంది.

జిల్లా కలెక్టర్ దృష్టికి..

రాగులకుంట కబ్జాకు గురైంది అంటూ గత నెల భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన హాజరైన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దృష్టికి ఆయకట్టు రైతులు తీసుకువచ్చారు. తమ చెరువు తొమ్మిది ఎకరాలు కబ్జాకు గురైందని కనుక చెరువును కాపాడాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

చెరువును కాపాడాలి

● మల్లెల క్రాంతి, ఆయకట్టు రైతు, భీమ్‌గల్



ప్రభుత్వాలు చెరువుల పరిరక్షణకు పాటు పడుతుంటే స్థానికంగా కొందరు చెరువులను కబ్జాలు చేస్తున్నారు. వీటిపై మండల అధికారులు దృష్టి పెట్టకపోవడంతో యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారు. ఇప్పటి కైనా జిల్లా అధికారుల దృష్టి పెట్టి కబ్జాలను వెలికి తీయాలి.

ఉపాధి కోల్పోతున్నాం

● మీసాల శ్రీనివాస్, మత్స్యకారుడు, భీమ్‌గల్



రాగుల కుంట చెరువు వర్షాకాలంలో పూర్తి స్థాయిలో నిండితే చేపలు పట్టుకొని తమకు ఉపాధి దొరుకుతుందనకుంటే ప్రతీ సంవత్సరం అందులో నినీటిని కొందరు రాత్రికి రాత్రే వృథాగా వదులుతున్నారు. ఇప్పటికైనా అధికారుల దృష్టి పెట్టి కబ్జా భూమిని వెలికి తీయాలి.

అధ్వానంగా మారిన కొలిప్యాక్ బీటీ రోడ్డు

● రోడ్డుపై భారీ గుంతలు ● ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు, వాహనదారుల ఆవేదన ● పట్టించుకోని అధికారులు

జక్రాన్‌పల్లి, మే 15 (ఆంధ్రజ్యోతి): అసలే చెడిపోయిన రోడ్డు ఈ రోడ్డుపై అక్కడక్కడ కంకర తేలి భారీ గుంతలు పడ్డాయి. ఈ రోడ్డువెంట వెళ్ళాలంటే ప్రజలు, వాహనదారులు భయాందోళనకు చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కొన్ని ఏళ్ల నుంచి చెడిపోయి అధ్వనంగా మారింది. ఈ రోడ్డు వెంట అక్కడక్కడ కంకరతేలి భారీ గుంతలు పడ్డాయి. దీంతో ఈ రోడ్డు వెంటవెళ్లే గ్రామస్థులు, ద్విచక్ర వాహనదారులు చెడిపోయి గుంతల వద్దకు రాగానే ఏం జరుగుతుం దనే తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. చెడిపోయిన గుంతల వద్దకు రాగానే వాహనాలు పడి ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనోహరబాద్, సాయిబాబా ఆశ్రమం నుంచి కొలిప్యాక్ గ్రామం మీదుగా కొలిప్యాక్, తొర్లికొండ, జాన్కంపేట్ ఎక్స్ రోడ్డు వరకు సుమారు 8 కిలో మీటర్ల వరకు సింగిల్ బీటీ రోడ్డు చెడిపోయి ప్రయాణికులకు, వాహన దారులు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు చెడి పోయిన బీటీరోడ్డును మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు ఈ బీటీ రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

కొలిప్యాక్ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు చెడిపోయి అధ్వానంగా మారగా ఈ రోడ్డు డబుల్ బీటీరోడ్డుకు నిధులు మంజూరు చేయించాలని ఇటీవల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కొలిప్యాక్ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డుకు డబుల్ రోడ్డు నిర్మించేందుకు నిధుల మంజూరు కోసం ఎస్టిమెంట్ వేసి ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో కొలిప్యాక్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై డబుల్ బీటీరోడ్డు వేసేందుకు సుమారు 8 కిలో మీటర్ల వరకు రూ. 12 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్యే ప్రభుత్వానికి పంపినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో కొన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం కళ నెరవేరనుందని గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



కంకర తేలి గుంతలు పడిన బీటీ రోడ్డు



చెడిపోయిన కొలిప్యాక్ బీటీ రోడ్డు

డబుల్ బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించాలి

● మామిడి భాస్కర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్, కొలిప్యాక్



కొలిప్యాక్ గ్రామానికి డబుల్ బీటీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి నిధులు మంజూరు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిధులు మంజూరైతే కొనేళ్లనుంచి ఎదురుచూస్తున్న ఈ రోడ్డు సమస్య త్వరలో పరి ష్కారం కానుంది. డబుల్ బీటీరోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు, వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

రూ. 12 కోట్లతో ప్రతిపాదనలు పంపడం హర్షనీయం

● మద్దుల రమేష్, మాజీ ఎంపీటీసీ, కొలిప్యాక్



కొలిప్యాక్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు చెడిపోయిన విషయం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లాం. దీంతో 8 కిలో మీటర్ల వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు రూ.12 కోట్లు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం హర్షనీయమన్నారు. ఏళ్లనుంచి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ఈ రోడ్డు ప్రధాన సమస్య నెరవేరనుంది.



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న భక్తులు

నందిపేట సీతారామ చంద్రస్వామి ఆలయంలో దేవతా పూజలు

ఆర్మూర్ రూరల్, మే 15 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండల కేంద్రంలోని శ్రీరాంనగర్‌లో నూతనంగా నిర్మించిన సీతారామ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గురువారం స్థాపిత దేవతా పూజలువాస్తు, మంటప దేవతా హోమాలు, పంచసూత్ర హోమాలు, పుష్పాదివాస, హారతి మంత్ర పుష్పం, మహిళలచే సమూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం అన్నదానం చేశారు. శుక్రవారం ఉదయం నుంచి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి శ్రీహంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి, బాలయోగి రాములు మహారాజ్ చేతుల మీదుగా ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, మహి ళలు పాల్గొన్నారు.

గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు!

మహ్మద్‌నగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో రుద్రూర్ నుంచి మెదక్ వరకు రహదారి వెడల్పు పనులను కాంట్రాక్టర్లు ఇష్టాను సారంగా ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వి వదిలేశారు. దీంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నిత్యం ప్రజలు తిరిగే రహదారి పక్కనే ఆంధ్రా బ్యాంకు, మెడికల్ షాపులు ఉండడంతో మండల వాసులు ప్రయాణిస్తుంటారు. రాత్రివేళలో వాహనదారులు ప్రయాణించే క్రమంలో ఆ గుంతలో పడి ప్రమాదాలు కూడా జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నెల రోజుల క్రితం గుంతను తవ్విన ఇప్పటివరకు సంబంధిత కాంట్రాక్టర్‌లు పూడ్చి వేయ లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుంతను పూడ్చివేసి ప్రమాదాలను నివారించేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతను తవ్వి పూడ్చకుండా వదిలేసిన దృశ్యం

ఇసుక అక్రమ రవాణాను అదుపు చేసేదెవరో..!?

● ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా పట్టించుకోని పాలకులు, అధికారులు



పోలీసుల అదుపులో ఉన్న మూడు టిప్పర్లు (ఇన్‌సెట్‌లో) రాత్రికి రాత్రే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ

మద్నూర్, మే 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మారినా, విధి విధానాలు మారినా ఇసుక మాఫియా ఆగడాల్లో మాత్రం మార్పు రావడం లేదు. అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డ కొందరు బరితెగించి ఇసు కను యథేచ్ఛగా సరిహద్దులు దాటి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు తర లించుకు పోతున్నారు. ఎన్నిసార్లు దాడులు చేసిన ఇసుక మాఫియా భయపడక పోగా బెదిరింపులకు దిగుతూ అధికారులకు తలనొప్పిగా మారుతుంది. యథేచ్ఛగా పగలు తోడేసి రాత్రి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిస్తున్నారు. ఇసుక అక్రమ వ్యాపారానికి అడ్డూ అదుపు లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. తీవ్రస్థాయిలో చర్యలు ఉంటే తప్ప ఈ అక్రమ ఇసుక రవాణా ఆగేలా కనిపించడం లేదు. డోంగ్లి మండలం నుంచి అక్రమంగా ఇసుక తీసుకువస్తున్న టిప్పర్లను ఉమ్మడి మద్నూర్ మండలంలో అధికారులు పట్టుకొనీ మద్నూర్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అదుపులో మూడు టిప్పర్లు ఉన్నాయి. ఇటీవల డోంగ్లి మండలం నుంచి అక్రమంగా ఎటు వంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను, ఒక ట్రాక్టర్‌ను గతంలో పట్టుకోగా ప్రస్తుతం మరో టిప్పర్ డోంగ్లి మండల రెవెన్యూ సిబ్బంది పట్టుకొని మద్నూర్ పోలీసులకు అప్పగించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మాఫియా రాత్రిపూట బీర్కూరు మండలం నుంచి డోంగ్లి, మద్నూర్ మండలం గుండా కర్ణాటక, మహారాష్ట్రకు ఇసుక తరలిస్తున్నారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఇసుక అక్రమ రవాణాపై తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక అధికారులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలం గుండా బీర్కూరు మండ లం ఇసుక రవాణా కర్ణాటకకు తరలివెళ్తుంది. మైనింగ్ శాఖ అధికారులు ఇసుక అక్రమ ర వాణా పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టి వారిపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆదాయాన్ని పెంచిన వారవుతారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇం దుకుగాను సంబంధిత మైనింగ్, పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల అధి కారులు సమన్వయం చేస్తే ఈ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయ వచ్చని పలువురు అభిప్రాయ పడు తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగేనా!?

● నిర్మాణానికి ముందుకు రాని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ● పెరిగిన ఇళ్ల నిర్మాణ వస్తువుల ధరలు
● ఇల్లు నిర్మించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు ● ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలు సరిపోదని లబ్ధిదారుల ఆవేదన

తాడ్వాయి, మే 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26న చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ముందుకు సాగడం లేదు. ఇండ్ల నిర్మాణానికి ఆదిలోనే ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి మండలంలో ఒక గ్రామాన్ని మోడల్ గ్రామం కింద ఎంపిక చేశారు. అందులో భాగంగా మండలంలోని సంతాయి పేట్ గ్రామాన్ని ఇళ్లను మంజూరు చేశారు. ప్రజా పాలనలో భాగంగా ఇండ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు మంజూరు చేసింది. అదేవిధంగా మంజూరైన ఇళ్లను నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎక్కువ అవుతుందని అంటున్నారు. అయితే నిర్మాణానికి సిమెంట్, స్టీలు ధరల ప్రభావం ఎక్కువ ఉండడంతో నిరుపేదలు ఆర్థికంగా లేకపోవడంతో నిర్మాణానికి ముందుకు రావడం లేదు. గ్రామంలో మొత్తం 62 ఇండ్లు మంజూరు అయినవి. ప్రభుత్వం నుండి అనుమతులు రావడంతో సంబంధిత అధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన వారిని గుర్తించి నియామక పత్రాలు అందజేశారు. వచ్చిన మొత్తం మంది దరఖాస్తులు స్వీకరించగా వారందరికీ ఇండ్లు మంజూరు చేశారు. అయితే అందులో 15 మంది లబ్ధిదారులు ముందుకు వచ్చి పనులు కొనసాగిస్తున్నారు. మిగతా ఆరుగురు బెస్మిట్ లెవెల్‌కి వచ్చి ఆగి పోయింది. ఇంకొందరు ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఇళ్ల లబ్ధిదారులు పెరిగిన సిమెంట్ స్టీల్ ధరల ప్రభావంతో ఇల్లు కట్టుకోవడం లేదని అంటున్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసిన ఇండ్ల నిర్మాణాల్లో ఖచ్చితంగా సిమెంట్, స్టీలు వాడాల్సి ఉంటుంది. వీటి ధరలు అధికంగా ఉండడంతో కట్టుకోవడానికి ముందుకు వస్తలేరా అని అనుమానాలు వ్యక్తమవుతున్నారు. లబ్ధిదారులు చేతుల్లో డబ్బులు లేక కొంత కారణం కావచ్చు అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకు నిర్మించుకోవడం లేదని అధికారులు వివరణాత్మకంగా తమకు సమాచారం ఇవ్వాలని అడగడంతో లబ్ధిదారులు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. అలాగే గ్రామాల్లో ఇసుక కొరత కూడా చాలానే ఏర్పడుతుంది. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఫ్రీగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రభుత్వం చెప్పిన అధికారులు మాత్రం ఇసుక తీసుకువస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నారని పలువురు అంటున్నారు. ప్రభుత్వం నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ముందుకు రావడం లేదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీ ఇందిరమ్మ ఇల్లుకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసింది. కానీ ఈ ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా ఇవ్వడంతో లబ్ధిదారులకు ఇబ్బంది ఏర్పడుతుంది. అసలే నిరుపేదలకు ఇల్లు ఇవ్వడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక బయట నుంచి అప్పులు తెస్తే ఇలా కడతామో అని భయపడుతున్నారు. కానీ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ముందుగానే లక్ష రూపాయలు ఇస్తున్నామని అంటున్నారు. అయినా డబ్బులు సరిపోవని లబ్ధిదారులు అంటున్నారు. ఇటు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక పరిస్థితి బాగా లేక అప్పులు చేయలేక లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే ఇల్లు నిర్మించుకుంటామని అంటున్నారు. అలాగే ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు మీటర్లకు మించితే రూపాయి కూడా ఇవ్వమని తెగేసి చెబుతున్నారు. లబ్ధిదారులు మాత్రం ఎక్కువ అయితేనే కట్టుకుంటామని అంటున్నారు. ఇలా అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకు సాగడం కష్టతరం అవుతుంది. ఇకనైనా అధికారులు కలుగజేసుకొని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేసుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహనలు కల్పించాలని పలువురు అంటున్నారు.



సంతాయిపేట్ గ్రామంలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి


మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్

బాన్సువాడటౌన్,మే15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. బాన్సువాడ గ్రంథాలయంలో దాతల సహకారంతో పోటీ పరీక్షల అభ్యర్థులకు పుస్తకాలను, రీడింగ్ ప్యాడ్స్, రీడింగ్ కుర్చీలు, వైఫై కనెక్షన్‌లను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.పాఠకులు గ్రంథాలయాన్ని పూర్తి తరహాలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తాడ్వాయి:మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి వస్తువులను అందజేసినట్లు ఇన్‌చార్జి గ్రంథ పాలకుడు రాజలింగం తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి గురువారం అందజేసినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతి యువకుల అవసరం కోసం రీడింగ్ చైర్స్, రీడింగ్ ప్యాడ్స్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన మరిన్ని పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో సిబ్బంది పి బి, శ్రీనివాస్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉండొద్దు

రాజంపేట:కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉండకూడదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మఇండ్ల గందరగోళంపై కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎవరు డబ్బులు వసూలుచేసినట్లు నిరూపణ జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డబ్బులు తీసుకున్నట్లు రుజువైతే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు నడపరాదని అందరూ పార్టీ కోసం ఐక్యతతో పని చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ నాయకత్వంలో పార్టీకోసం కష్టపడి పనిచేయాలని కలిసికట్టుగా పనిచేసే స్థానిక ఎన్నికలలో తమ సత్తా చాటే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాదవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

కామారెడ్డిటౌన్,మే 15(ఆంధ్రజ్యోతి): ఈనెల 20 న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు దశరథ్, జిల్లా అధ్యక్షుడు బాలరాజు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని పగడ్బందీగా అమలుచేయాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేయాలని,కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అసంఘటిత రంగ కార్మికులను ప్రభుత్వం థర్డ్‌సెక్షన్ కార్మికులుగా గుర్తించాలని సివిల్ సప్లయ్,హామాలీ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు, మున్సిపల్ కార్మికులకు ఇతర హామాలీ కార్మికులకు,మధ్యాహ్నభోజనం,ఆశ, అంగన్‌వాడి కార్మికులకు కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టుబడి పెట్టి కార్మికులకు పనిగంటలు పెంచడం జరుగుతుందని ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా 20 న సార్వత్రిక సమ్మెను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, రఫిక్, శ్రీకాంత్,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపేట్ కవికి సన్మానం


రెడ్డిపేట్ కళాకారుడికి సన్మానిస్తున్న దృశ్యం

రామారెడ్డి,మే 15 (ఆంధ్ర జ్యోతి):తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రబోధ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన యువకులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. మధ్యమనే కవితకు గాను రెడ్డిపేట్ యువకుడి తెలంగాణ కవి ప్రా ముఖ్యతలచే సన్మానం చేయడం జరిగింది. యువకులు మరెందరో పుట్టుక రావాలని హైదరాబాద్ లలిత కళావేదిక యువకవి గ్రహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథిగా డాక్టర్ నమోజి, ప్రతినిధులు బాలాజీ, తెలంగాణ తల్లి రూపకర్త ప్రముఖ శిల్పి, బివిఆర్ చారి, త్రిభాషా కవయిత్రి, శోభ దేశ్ పాండే, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కాలేశ్వరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

లింగంపేట, మే 15 (ఆంధ్రజ్యోతి):పంట మార్పిడితో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని వ్యసాయ శాస్త్రవెత్త డాక్టర్ అంజయ్య అన్నారు. గురువారం లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. పంట మార్పిడితో రైతులకు కలిగే లాభాలను వివరించారు. తక్కువ యూరియా వాడకం, పంట ద్వారా ఆదాయిన్ని ఎలాం పొందాలో తెలియజేశారు. అదే విధంగా సాగు నీటిని ఆదా చేయడం వలన భూమిలో నీటి లోటు రాబోయే రోజుల్లో రాకుండా చేసుకోవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేడీ వ్యవసాయశాఖ తిరుమల ప్రసాద్, సైంటిస్టులు భాస్కరన్, హన్నా, రేవంత్‌నాథన్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, జ్యోతిలతో పాటు రైతులు పాల్గొన్నారు.


మోతెలో రైతులతో సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

● డివిజన్ పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్


ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేస్తున్న డివిజన్ పంచాయతీ అధికారి

తాడ్వాయి, మే 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇళ్లను పూర్తిచేయాలని డివిజన్ పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఈయన గురువారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గ్రామానికి మొదటి విడతగా 34 ఇళ్లను మంజూరు చేశారు. వీటిలో గురువారం ఐదు ఇండ్లకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. త్వరలో మిగతా వాటిని కూడా ప్రారంభిస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు ఇల్లు త్వరగా నిర్మించుకుంటే ఇంకా 50 ఇండ్లు అదనంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలిపారు. పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని డివిజన్ అధికారి అన్నారు. గ్రామంలో మొత్తం 34 ఇళ్లను మంజూరు చేయించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంబిరు శ్యామ్ రావు, వెంకట్ రెడ్డి, రవి, సాయవ్వ, జ్యోతి, మండల నాయకులు మహేందర్ రెడ్డి, రాజు, రామచంద్రం, శ్రీనివాస్, బలవంత రావు, మండల అధికారులు సయ్యద్ సాజిద్ అలీ, ఎంపిఓ సవితారెడ్డి, మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

● అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

భిక్కనూరు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంది రమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం జరుగుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దమల్లారెడ్డి, తిప్పాపూర్, గుర్జకుంట,మల్లుపల్లి, బాగిర్తి పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆయాగ్రామాల్లోవారు మాట్లాడుతూ ప్రతిగ్రామంలో అర్హులైనా ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ స్వామి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు లింగారెడ్డి, సుదర్శన్, నర్సింహారెడ్డి, ధర్మయ్య, స్వామి, జైపాల్ రెడ్డి, ఆయాగ్రామాల కార్యదర్శులు, నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

లింగంపేట: పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరం అని ఎంపీడీవో నరేష్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండలంలోని శెట్పల్లిలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.5లక్షలతో ఇంటిని నిర్మించుకోవచ్చునని ఆయన తెలియజేశారు. మండలంలోని ముంబాజీపేటలోను ఇందిరమ్మ లబ్దీదారలకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణాగౌడ్, అట్టెం శ్రీనివాస్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్, నాయకులు బోయిని రాములు, జానార్ధన్‌గౌడ్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

తమను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

భిక్కనూరు, మే 15(ఆంధ్రజ్యోతి): ఎలాంటి కారణాలు లేకుండా తమను విధుల నుండి తొలగించి తమ కుటుంబాలను రోడ్డు పాలు చేశారని, వెంటనే తమను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ భిక్కనూరు టోల్ ప్లాజా మాజీ ఉద్యోగులు గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ షరతులకు లోబడి పనిచేస్తామని, గత 9సంవత్సరాలుగా పనిచేసిన తమను విధుల్లోకి తీసుకోవాలని కంపెనీ అధికారులను కలిసి విన్నవించిన తమ బాధను ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు స్పందించి తమను విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోల్‌ప్లాజా మాజీ సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి తల్లీ, కొడుకు ఆత్మహత్య


తల్లి, కుమారుడు శవాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శివకుమార్

నిజాంసాగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని నిజాంసాగర్ ప్రాజెక్టులో తల్లి కొడుకు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువా రం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై శివకు మార్ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన దారప్రమీళ (30), దార అక్షయ్ (8) అనే తల్లి కొడుకులు నిజాంపేట్ మండల కేంద్రంలోని ట్యాంకు వెళ్లి వస్తామని ఇంట్లో చెప్పి నిజాంసా గర్ ప్రాజెక్టులోకి వచ్చి ప్రాజెక్టు 20 గేట్ల గోలి వద్ద నీటిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలి పారు. గురువారం ఉదయం ప్రమీల, అక్షయ్‌ల మృత దేహాలు నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపలు పట్టే వారికి కనిపించడంతో పోలీసులకు సమాచా రం అందించారు. దీంతో ఎస్ఐ శివకుమార్ పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి మృత దేహాలను ఒడ్డుకు తీయించి నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన దార ప్రమీల, అక్షయ్‌లుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు. దార ప్రమీల భర్త దార సా యిలు గత 20 రోజుల క్రితం అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నా డని, దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రమీల జీవితంపై విరక్తి చెందిందని, ప్రమీలకు 12 సంవత్సరాల కూతురు నిహారిక, 8 సంవత్సరాల కుమారుడు అక్షయ్‌లు ఉండగా తన కుమారుడు అక్షయ్‌తో కలిసి ప్రాజెక్టుకు వచ్చి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు, పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాలను బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

800 రాజీవ్ యువవికాస్ దరఖాస్తుల అందజేత


బ్యాంకు మేనేజర్‌కు లబ్ధిదారుల దరఖాస్తు అందిస్తున్న డీపీఎం

కామారెడ్డిటౌన్,మే 15 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువవికాసం పథకం కింద గురువారం 800 లబ్ధిదారులకు దరఖా స్తులు బ్యాంకులో ఇవ్వ డం జరిగిందని డీపీఎం రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సిబిల్ వెరిఫికేషన్ కోసం ఎస్‌బీఐ బ్యాంక్ రాజంపేటను సందర్శించి బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఇప్పటివరకు 52 లబ్ధిదారుల యొక్క సిబిల్ వెరిఫికేషన్ యాక్టివిటిపైన,ఇతర పథకాలు తీసుకున్నారా లేదా అని వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేసుకున్న జీవనోపాధి కార్యక్రమాలను గ్రౌండింగ్ చేయాలని ఎస్‌బీఐ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీలు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణ శిబిరం సందర్శన

కామారెడ్డిటౌన్,మే 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయశిక్షణ శిబిరాన్ని ఉమ్మడి జిల్లా డైట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంచాలని,సర్దుబాటులు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలంతో పాటు అప్‌డేట్ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎల్లయ్య, రాష్ట్రరిసోర్స్‌పర్సన్ సుభాష్, డీఆర్‌పీలు ప్రసూన్, బాలరాజు,రాజభైరయ్య,ఆయామండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సక్రమంగా నిర్వహించాలి

రామారెడ్డి, మే 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రామారెడ్డి ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. రామారెడ్డి మండలం ఉప్పల్వాయి, గిద్ద గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మాగౌడ్, రాజకీయ నాయకులు నారాయణరెడ్డి అరవింద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, రాజిరెడ్డి, మైనార్టీ మండలఅధ్యక్షుడు షేక్ఇమ్రాన్,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలి


గిద్దలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఏపీఎం

రామారెడ్డి, మే 15 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధిహామీ పనులను సక్రమంగా నిర్వహించాలని రామారెడ్డి ఇజీఎస్ ఏటిఎం ధర్మారెడ్డి పేర్కొన్నారు. రామారెడ్డి మండలం గిద్ద గ్రామ పంచాయితీలో గురువారం జరుగుచున్న ఫిష్‌పాండ్ వర్క్‌ని పరిశీలించారు. కూలీలు కొలతల ప్రకారం పని చేసి 307 రూపాయలు పొందాలని చెప్పడం జరిగింది. అలాగే పని ప్రదేశములో కూలీలకు నీటి వసతి నీడ వసతి, పలు సలహాలు, సూచనలు, పద్ధతులను కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్యకి సూచించారు. అనంతరం నర్సరీ విసిట్ చేయడం జరిగిందని ఎపిఎం ధర్మారెడ్డి పేర్కొన్నారు.

శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ ఈవోను సస్పెండ్ చేయాలి


భిక్కనూర్‌లో మాట్లాడుతున్న దళితసంఘాల ప్రతినిధులు

భిక్కనూరు, మే 15(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ ఈవో శ్రీధర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని భిక్కనూరు పట్టణ దళిత సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ హుండీ లెక్కింపు సమయంలో జరిగిన దొంగతనంలో ఈవో పాత్ర ఉందని, అతడిని వెంటనే అధికారులు సస్పెండ్ చేయాలని లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఆలయంలో ఈవోతో పాటు కొందరి కారణంగా ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సీఎం, దేవాదాయశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల ప్రతినిధులు నర్మల రాంచంద్రం, ద్యాగల కిరణ్, శామర్తి రాజు, ప్రసాద్, మల్లేషం, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

బాన్సువాడలో ఓ మోస్తారు వర్షం

బాన్సువాడటౌన్, మే 15(ఆంధ్రజ్యోతి):బాన్సువాడ పట్టణంలో గత రెండు రోజులుగా తేలికపాటి జల్లులతో కూడిన వర్షం పడింది. వేసవి కాలంలో ఉక్కపోత తాళలేకపోతున్న ప్రజలకు వర్షం కాస్తంత ఉపశమనం కలిగించిందని చెప్పవచ్చు. వాతావరణ శాఖ చెప్పినట్లుగా వర్షాలు ముందుగానే కురియాలని అన్నదాతలు ఆకాంక్షిస్తున్నారు.

70 వేల క్వింటాళ్ల జొన్నల కొనుగోలు : సీఈవో


కొనుగోలు కేంద్రంలో నిలువ ఉంచిన జొన్నలు

పెద్ద కొడప్‌గల్, మే 15 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడ ప్‌గల్ సహకార సంఘం ద్వారా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 70 వేల క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసినట్లు సీఈవో సందీప్ తెలిపారు. నియోజక వర్గంలో అత్యధికంగా పెద్ద కొడప్‌గల్ మండ లంలో జొన్నపంటను సాగు చేయగా తమ సహకార సంఘం ఆధ్వర్యంలో జొన్నలు కొనుగోలు చేస్తున్నామన్నారు. రానున్న రెండు మూడు రోజుల వరకు కొనుగోలు పూర్తి చేసి సెంటర్‌ను క్లోజ్ చేస్తామని తెలిపారు. సుమారుగా ఇంక 10 నుండి 20 వేల క్వింటాళ్ల వరకు జొన్నలు ఉన్నాయని వాటిని తూకంవేసి పూర్తి చేస్తామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఆటంకం కలుగకుండ గన్నీ బ్యాగుల సరఫరా, తూకం వేసిన బస్తాలను ఎప్పటికప్పుడు లారీలలో తరలించడం జరిగిందని తెలిపా రు. మండలంలో ఇంక ఎవరైనా రైతులు తాము జొన్నపంటను అమ్ముకోనట్ల యితే కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి విక్రయం చేసుకోవాలని సూచించా రు. జొన్నలు విక్రయించిన రైతులకు త్వరలో డబ్బులు ఖాతాలలో జమవు తాయని తెలిపారు.

వర్షానికి తెగిపడిన విద్యుత్ వైర్లు.. తప్పిన ప్రాణనష్టం


గాలికి తెగిపడిన విద్యుత్ వైర్లు

పెద్దకొడప్‌గల్, మే 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి తండాలో గురువారం ఉదయం కురిసిన వర్షానికి విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. దీంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. కాటేపల్లి తండాలో ఉదయం సమయంలో వర్షం కురియడంతో పాటు బలమైన గాలులు వీచాయి. దీంతో తండాకు విద్యుత్‌నందించే వైర్లు తెగిపడ్డాయి.అంతకంటే ముందే వైర్లు తెగిపడిన ప్రాంతం నుంచి తండా వాసులు ఇంట్లోకి వెళ్లి పోయారు. వైర్లు తెగిన ప్రాంతంలో జనాలు ఎవరూ లేకపోవడంతో త్రుటిలో ప్రాణనష్టం తప్పిందని తండావాసులు తెలిపారు. ఈ విషయం గురించి తండావాసులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందిం చడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనంతరం తెగిపడిన విద్యుత్ వైర్లను సరిచేశారు. వర్షకాలం రాకముందే విద్యుత్ తీగలను సరి చేయా లని లేదంటే రానున్న వర్షకాలం సమస్యలు మరింత పెరుగుతా యని తండా వాసులు తెలిపారు.

దూరం సూచికను ఏర్పాటు చేసుకున్న గ్రామస్థులు



కాస్లాబాద్ గ్రామం వద్ద సూచిక ఏర్పాటు చేసుకున్న గ్రామస్థులు

పెద్దకొడప్‌గల్, మే 15 (ఆంధ్రజ్యోతి): కొత్తగా వివిధ కారణాలతో ఆయా గ్రామాలకు వేల్లే ప్రయాణికులు ఏ ఊరికి వెల్లాలన్న ప్రస్తుతం అయితే గూగల్ మ్యాప్‌ను నమ్ముకుని ప్రయాణం సాగిస్తుంటారు. గూగుల్ మ్యాప్ అందుబాటులో లేని రోజుల్లో రహదారుల వెంట పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులు సూచికలు ఏర్పాటు చేసేవారు. దీంతో ప్రయాణికులు ఈ సూచికలను ఆధారం చేసుకుని ప్రయాణం సాగిస్తుంటారు. ఇదే విధంగా మండలంలోని కాస్లాబాద్ గ్రామం వద్ద గ్రామస్తులు సూచికను ఏర్పాటు చేసుకున్నారు. కొత్తగా కాస్లాబాద్ గ్రామానికి వచ్చేవారు, వడ్లం గ్రామాలకు వేల్లే వారు ఈ చౌరస్తా వద్దకు రాగానే ఏదారి ఏ ఊరికి వెల్తుందో తెలియక అయోమయానికి గురయేవారు. దీంతో ఈ విషయం గుర్తించిన కాస్లాబాద్ గ్రామస్తులు సూచికను ఏర్పాటు చేసుకున్నారు.అయితే ఈ సూచికలను అధికారులు ఏర్పాటు చేయాల్సి ఉండగా, అధికారుల పట్టించుకోని కారణంగా గ్రామస్తులే ఏర్పాటు చేసుకోవడం కొసమెరుపు.

సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు

బాన్సువాడటౌన్, మే 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కల్కి చెరువు కట్టపై గల శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అర్చకులు బాబా విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని సాయిబాబాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

నేడు డోంగ్లిలో ఇసుక వేలం


వేలం పాట నిర్వహించడానికి సిద్ధంగా ఉన్న ఇసుక

మద్నూర్,మే15(ఆంధ్ర జ్యోతి): డోంగ్లి మండలంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను 16న శుక్రవారం వేలం పాట నిర్వహిం చనున్నట్లు డోంగ్లి తహసీల్దార్ తెలిపారు. ఈనెల 14న ఎటు వంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన 13 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశామని వాటిని హసన్ టాక్లీ గ్రామస్తుల ముందు వేలం పాట నిర్వహించ నున్నట్లు వెల్లడిం చారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

